# నేను చూసిన నక్షత్రం

[illegible]. శివానందమూర్తి

నాకీ మధ్య హఠాత్తుగా కథ రాసే ... యావ తగ్గిపోయి రాయడం మానేసేను. కథ రాయడం మానేసినా కథ వుంది.

నేనెప్పుడూ కంచికి వెళ్ళిన కథ మంచి కథ అనుకుంటాను. కథలు ముమ్మరంగా రాసే రోజుల్లో నేనోసారి కంచికి వెళ్ళేను. నా కథ లెక్కడేనా కనిపిస్తాదేమోనని కాంచీపురమంతా కళ్ళు కంచు ... గడాలా చేసుకుని కాంచేను. కనిపించలేదు నేను కంచికి చేరినా నా కథలు కంచికి ... లేదు. అంచేత నేను మంచి వి రా ... లేదనుకున్నాను. నాకు చాలా బాధేసింది. భయమేసింది. దాంతో కథ వ్రాయడం మానేసేను. అలా రాయకపోవడంవల్ల ... పోడం మానేసింది. తోచ ... తోచినప్పుడల్లా సినిమాలు చూడ్డం ప్రారంభించేను. అలా చూడగా చూడగా చూడ్డం ముదిరిపోయి, నన్ను కూడా అలా తెరమీద అందరూ చూస్తే బాగుణ్ణని ... చింది. తక్షణం రచయితగా రాయడం మానేసి తెర మీద నటుడినై రాణించాలనుకున్నాను. ఉత్తర క్షణం లుంగీ కట్టుకుని మద్రాసు పోయే రైలెక్కేసేను.

మద్రాసు నగరం మహత్తరం ... అనిపించింది. కొత్త జీవితం గురించి కొత్త కలలుకంటూ పాండీబజార్లో బృందావన్ లాడ్జిలో దిగేను. రైలు ప్రయాణ ... బడలికతో ఆ పగలంతా నిద్రలో ... కలలు కూడా కన్నాను.

సాయంత్రమైంది. మొముకి ... ళంవేసి బజార్లో కొచ్చేను. అటూ యిటూ చెట్లతో అశోకుడు పాలించిన రాజ్యంలా పాండీ బజారు కళకళ్ళాడుతోంది. చెట్లకి ... న చిన్న తరహా నటులు తెలుగు మాట్లాడుకుంటున్నారు. కాఫీ తాగుదామని వీ. ... రెస్టారెంటులోకి వెళ్ళేను. టేబుల్ దగ్గర ఒక్కణ్ణి కూర్చుని కాఫీ తాగుదామంటే కప్పు కాఫీ అయ్యే సమయానికి ఎదుటి సీట్లో కూర్చుంటూ ఎవరో ఒకతను నన్ను పలకరించేడు.

"వేషాలకొచ్చేరా?" స్వచ్ఛమైన తెలుగులో స్పాట్ డయగ్నొసిస్ చేసేడు — "కాఫీ"—

"మీ రె ...?" అన్నా.

"న ... వేలుమణి అంటారు. ఈ ఫీల్డుకి ... కొత్తవాణ్ణి. యిక్కడికి రాగానే ... వెంకటసుబ్బయ్యని! కొత్తలో ... పూసు నీళ్ళు పడక పేరు మార్చుకున్నాను. యిప్పుడు ఈ బజార్లో ఏ చెట్టు ... డిగినా కొమ్మలూపుకుంటూ నా కథ చెప్తుంది" కాఫీ వచ్చింది. "మరో పట్టు పట్టండి." మళ్ళా మరికాస్త కాఫీ తాగేను.

"పదండి — అలానడుస్తూ మాట్లాడదాం" బిల్లు నా చేతిలో పెట్టేడు.

పాతుకుపోయిన నటుడిలా అనిపించేడు నాకు. కానీ అతని బొమ్మ నేను ఏ చిత్రంలోనూ చూసిన గుర్తులేదు.

"బీచికి వెళ్దామా?" సిగరెట్టు వెలిగించేడు నాకోటిస్తూ. నేను ముట్టిస్తూంటే పిలిచేడు — "టాక్సీ!—"

టాక్సీ దిగేం. మీటరుచూసి వేలుమణి లెక్కచెప్పేను. పేచేసేను, రోడ్డు దిగి యిసుకలో నడుస్తూంటే వేలుమణి మాట్లాడ్డం ప్రారంభించేడు.

"నేను ... ఫాతిక సంవత్సరాల క్రితమే నా నట జీవితం ప్రారంభించేను. ఎన్నో రకాల పాత్రలు ధరించేను. మీకు నచ్చిన పాత్రేది ... అని చాలామంది ప్రెస్సు మనుషులు చాలాసార్లు అడిగేరు. తల్లిని పిలిచి ... కన్న పిల్లలందర్లోకీ ఎవర్ని ఎక్కువ అభిమానిస్తావని అడిగితే అంతకన్న తల్లేం బదులు చెప్పగలదు చెప్పండి. అదుగో ఆ తల్లిలాగే నేనూ తల్లడిల్లిపోయి సమాధానం చెప్పలేక పోయేవాణ్ణి. బటానీలు కొనుక్కుందాం" కొనుక్కున్నాం.

"క్షమించాలి. మీరు ధరించిన పాత్రలేవీ నాకు చూసిన జ్ఞాపకంలేదు." వేలుమణి బటానీలు పటపటలాడిస్తూ చెప్పేడు — "అదుగో!— అదే నటన అంటే. ప్రేక్షకుడి దృష్టిలో పాత్ర పాతుకుపోయినప్పుడు నటుడు జ్ఞాపకానికి రాడు. నేను పాత్రల్లో జీవించాను. అందుకే నా పాత్రలు జనానికెంత దగ్గరో నేనంత దూరమయిపోయాను." మేం జనానికి బాగా దూరంగా నడుస్తున్నాం.

"మీ పాత్రలేమిటో చెప్పారుకాదు?" అడిగేను.


"వస్తున్నా వస్తున్నా— ఆ మధ్య "పిడిలేని కత్తి" అనే జానపద చిత్రంలో అంతఃపుర ద్వారపాలకుడిగా నటించి అప్రతిహత నటనా చాతుర్యాన్ని ప్రకటించాను. అందులో మహారాణిగా నటించిన ప్రఖ్యాత నటీమణిని నేనే బయటికి వెళ్ళకుండా శూలం అడ్డుపెట్టాను. చూశారూ! 'మెడతిప్పని వీరుడు' చిత్రంలో యుద్ధానికి పరుగుతీస్తున్న భటులలో ముందర నిలబడి "పదండి!" అని కేకేసిన వాణ్ణినేనే. అంతేకాదు "హిడింబి" అనే పౌరాణిక చిత్రంలో డ్యూయెల్ రోల్ ఏక్టుచేశాను.

అంటే ఒక రాక్షసుడిగాను, ఒక ముని పుంగవుడిగాను నటించాను. ఈ రెండూ విభిన్నమైన పాత్రలు. కానీ వాటి స్టడీ చేసి వాటికి న్యాయం చేకూర్చాను. పాత్రకి న్యాయం చేకూర్చడమంటే ఏమీ లేదు- పాత్రని అర్థంచేసుకు నటించడం. అంటే రాక్షసుడివేషంలో ఒక మునీశ్వరుణ్ణి బాధించాలనుకోండి. ముందు అతని గడ్డం పట్టుకోవాలా! కొప్పు పట్టుకోవాలా? అనేది ఆలోచించాలి, అలాగే శూలాన్ని రాజుగారికి గుచ్చుకోకుండా ఏ ఏంగిల్‌లో ఎలా పట్టుకోవాలి? మొదలైనవన్నీ స్టడీచెయ్యాలి. నేనలా స్టడీచేసి నటించిన వేషాలన్నీ మూకరువుపెట్టాలంటే హోటలు కట్టే గారు. ఎన్నో చిత్రాల్లో పేపర్‌బోయ్‌గాను, పోస్ట్‌మన్‌గాను మరియు పోలీసుగాను నటించాను. యింకా అనేక సాంఘిక చిత్రాల్లో క్లబ్‌డాన్సులు, స్పిరిట్ డాన్సులు అందరికంటేముందు నిలబడి చూసేవాణ్ణి. అప్పుడు నాకిచ్చేది ఒక్క ఫ్రేమే అయినా, అందులోనే నా హావభావ ప్రకటనంతా గుప్పించేసేవాణ్ని." వేలుమణి నన్ను మాట్లాడనీయటం లేదు.

'అసలు నేను స్టేజికి రాకపూర్వం డబ్బింగ్ చిత్రాలకిగొంతు ఎరువిచ్చేవాణ్ని. ఓసారి నేను గొంతు ఎరువిచ్చిన డబ్బింగు చిత్రాన్ని మొదలయ్యాక జనంమధ్య కూర్చుని చూశాను. అందులో ఓ సన్నివేశంలో హీరో చెంబుతీసుకొచ్చి యిచ్చే సింతర్భాతంగా హీరోయిన్- 'సఖా! ఆ చెంబు యిలా తీసుకురావూ'అని అర్థింగింది. మాటలు కలవలేదు. డబ్బింగు చిత్రమంటే గొంతుపోయింది. దాంతో మరి డబ్బింగు చిత్రాలజోలికి పోకూడదనుకున్నాను.'

పకోడీలు తినుకున్నాం, అవితింటూ వేలుమణి మళ్ళీ మొదలెట్టాడు.

"నేను ఫీల్డులోకి అసలు ఎలా ప్రవేశించానో అడిగావుకాదు! మొదట్లో నేనసలు రంగంలోకి నిర్మాతగా అడుగుపెట్టాను. వున్నతాదర్శంతో వుత్తమమైన సాంఘిక చిత్రం తియ్యాలని. స్క్రిప్టుమీద నేనే కూర్చుని, కూర్చుకుని, వున్న డబ్బంతా పోగేసి, పోసేసి తీశాను. నేను హీరోగా నటించిన ఏకైక చిత్రం అదొక్కటే. చిత్రంపేరు "అవతలివీధి" డైరెక్టర్నికూడా నేనే. కథేమిటోతెలుసా! హీరోయిన్ అవతలివీధిలోవున్న హీరోని కలుసుకుందామని బయలుదేరుతుంది. ఆ వీధిని చేరేలోపులో ఆమె సంఘంలోని మంచీ చెడులను సూచించే ఎన్నో సంఘటనల్నీ, పేదవాళ్ళ కష్టాల్నీ, కుక్కపిల్లల్నీ, కుళ్ళుకాలవల్నీ, ఓ తెలుగు సినిమాని అన్నిటినీ చూస్తుంది. చివరికి ఆమె హీరోయింటి గుమ్మం ఎక్కడంతో కథ సమాప్తమవుతుంది, ట్రాజెడీలెండి. అంటే- హీరో యింట్లో వుండడు. తలుపు తాళం వేసుకుని ఎక్కడికోపోతాడు. "ఏ"క్లాస్ సెంటర్స్‌లో యింటర్‌వెల్‌దాకా ఆడింది, ఆ దెబ్బతో నటుడిగా మారిపోయాను. నేను నటుడిగా తారాపథం అందుకోవాలన్ని రాసిపెట్టినట్టుందినాకు. అదుగో-



ఆదర్శచిత్రం అలా కలిసొచ్చింది

పకోడీలు అయిపోయేయి. బాగా చీకటి పడింది.

"రండి పోదాం" వెనక్కి తిరిగేం. "అన్నట్టు యింతసేపూ మీగురించి ఏమీ అడగనేలేదు. ఏమైనా రికమెండేషన్ లెటర్స్ తెచ్చారా?"

"లేదు."


లేకపోయినాఫరవాలేదు. నేనున్నానుగా. సాటి వటుల్ని ఆదరించడం మేటివటుడిగా నా మొదటివిధి. మీకు ఫీచర్స్‌వున్నాయి. అంచేత ఫ్యూచర్ వుంటుందనుకుంటున్నాను. కొన్నాళ్ళపాటు నాతో స్టూడియోల్లో తిరుగుతూ షూటింగ్ ఫాలో అవండి. నెమ్మదిగా తెలుస్తుంది రేపు మోహినీలో నాకు షూటింగువుంది. యిదివరకెన్నడూ ధరించనటువంటి ఒక విభిన్నమైన పాత్ర ధరిస్తున్నాను. పొద్దున్న మిమ్మల్నికూడా తీసుకుపోతాను. పొద్దురావి"

వేలుమణికి గుడ్‌నైట్‌చెప్పి రూమ్‌కి వచ్చేవరికి బాగారాత్రయింది. నా వేషం గురించి ఆలోచించడం మానేసి వేలుమణి పరిచయంగురించి ఆలోచించేను. సమయం ఎనిమిది గంటలకల్లా వి.కె.రెష్టారెంటు దగ్గరుండమన్నాడు. రెప్పలు బరువెక్కేదాకా రేపుగురించి ఆలోచించేను.

తెల్లారింది.

అనుకున్న ప్రకారం వేలుమణితో మోహినీకి వెళ్ళేను. వేలుమణి నన్ను ఫ్లోర్‌లోకి నడవమని మేకప్‌కి వెళ్ళేడు. అక్కడ అనుకోకుండా నా చిన్ననాటి స్నేహితుడు యాదవరెడ్డి కనిపించేడు. పబ్లిసిటీ శాఖకి యిన్‌చార్జిట. మాటల్లో వేలుమణి నటిస్తున్న చిత్రానికి నిర్మాతల్లో తనూ ఒకడని తెలిసింది. రెడ్డీ, నేనూ కబుర్లు చెప్పుకుంటూ వేలుమణి వేలుపెట్టి చూపించిన ఫ్లోర్‌లోకి వెళ్ళేం. ఏదో రెసుమిల్లు ఖాళీచేసి పెట్టినట్టుంది. లోపలికి అడుగుపెట్టగానే గాడిపొయ్యిలో ప్రవేశించి నట్టనిపించిందినాకు. వుక్కబోత ప్రారంభమైంది. అక్కడేదో అడివిలా సెట్టువేసారు. కాగితాల్తో తయారుచేసిపెట్టిన రాళ్లూ రప్పలూ కంటికి బరువుగా కనిపిస్తున్నాయి. నరికితెచ్చిన చెట్లకొమ్మలు ఆకులనీ వాడిపోయి ఫెయిలయిన చిత్రాల నిర్మాతల్లా నిలబడివున్నాయి. అక్కడాఅక్కడా ప్లాస్టిక్ పువ్వులు, తీగలుకూడా అమర్చేరు. స్పాట్ లైట్లూ. కేమెరా వగైరాలతో జనం హడావుడిగా ఏవో సర్దుబాట్లుచేసుకొంటున్నారు. "పంచిపిడుగులు" అనే జానపద చిత్రం తాలూకు షూటింగ్‌టఅది. కాస్సేపటికి రాకుమారుడి వేషంలో హీరోగారు సిగరెట్టు కాల్చుకుంటూ ప్రవేశించారు. ఆయన్ని యిదివరకు చాలా చిత్రాల్లో చూసేను. అంచేత చూడగానే గుర్తుపట్టగలిగేను.

స్టంటు మేష్టరు, హీరో, ఒక గోరిల్లా కేమెరా ముందుకిచేరేరు. స్టంట్ మేష్టరు కొట్టుకుంటూ కుమ్ముకుంటూ షాట్ వివరిస్తున్నారు. బాగా ఎండెక్కినట్టుంది. వుక్క



కె. వివేకానందమూర్తి

బోత భరించలేకుండా తయారైంది. వున్న రెండు ఫాన్లు ఎంత తిరిగినా గాలిచాలడం లేదు. ఎంత ఫాను కంతగాలి. పీల్చడానికి సరిపోయేగాలి మాత్రమే కదుల్తోంది.

గోరిల్లా యాతనభరించలేక రెండు చేతుల్తోనూ తల వూడదీసేసుకుంది. ఆశ్చర్యపోయేను-వేలుమణి తల కనబడిందినాకు. నిన్న తనుచెప్పిన విభిన్నమైన పాత్రయిదా అనుకున్నాను ఆయాసపడుతూ, ముఖం నిండా పట్టిన చెమటల్ని తుడుచుకోబోతుంటే స్టంటుమేష్టరు 'ఉ( ఉ(! మాస్క్ తగిలించుకో!" అంటూ వేలుమణిని చేత్తో పొడిచేడు సగం వూపిరితో సరిపెట్టుకుంటూనే వేలుమణి మాస్క్ తగిలించుకున్నాడు. మాస్క్ తగిలించుకున్న వేలుమణిని చూస్తూంటే మనిషిగా అనుకోడం కష్టంగానే వుంది. అచ్చం గోరిల్లాలాగే కనిపిస్తున్నాడు. స్టంట్ మేష్టరు "షాట్ రెడీ, లైట్స్ ఆన్...." అంటూ నాలుగైదు శబ్దాలు చేసేడు, హీరోమీదికి. గోరిల్లా మీదికి దీపాలు ఫోకస్ చేసేరు. గోరిల్లా నెమ్మదిగావచ్చి, తెలుగుసినిమాలో ప్రేమించుకున్నట్టు, హీరోని వెనకనించి వాటేసుకుంది. హీరో ఏమీ కంగారుపడకుండా గోరిల్లా కడుపులో మోచేత్తో గుద్దేడు. ఆ దెబ్బకి వేలుమణి వెనక్కి తూలి కింద పడ్డాడు. "కట్"అన్నారు. వేలుమణిబాధగా కడుపుచేత్తో పట్టుకుని లేవడానికి ప్రయత్నం చేస్తూంటే, స్టంట్‌మేష్టరు "లే! లే!" అని గదమాయించేడు. అప్పుడు హీరో చిరునవ్వుతో "దెబ్బ గట్టిగా తగిలిందా బ్రదర్" అంటూ వేలుమణిని ఒంటిచేత్తోలేవదీసేడు. వేలుమణి సఫకేషన్ భరించలేక ఒక్కసారి మాస్క్ తీసేడు. చెమటలు పట్టిన అతని ముఖంలో బాధని నేను చూడలేకపోయేను. గంట కాలం వేడెక్కింది. అదే షాటు పదేపదే తీస్తున్నారు. వేలుమణిపడే వేదన నేను భరించలేకపోయేను. యాదవరెడ్డితో "బైటికిపోదాం" అన్నాను. "కాఫీ వచ్చింది. తాగి వెడదాం"అన్నాడు. కాఫీ నేను తాగలేకపోయేను- అది నాకంటికి మకిలి కాఫీలా కనబడింది. వేలుమణి చెమటలా కూడా కనబడింది. ఫీల్డులోకింకా ప్రవేశించకపోయినా కాఫీ తాగినట్టు బాగానే నటించేను.

ఫ్లోర్‌బైటికి వచ్చేసేముందు ఒక్కసారి వేలుమణికేసి చూసేను. ఒకచేత్తో మాస్క్ పట్టుకుని జాలిగా నావేపుచూస్తూ మరో చెయ్యి నీరసంగా వూపేడు. నేను ఆముదం తాగిన చిరునవ్వు నవ్వినట్టు ఒక చిరునవ్వు

నవ్వి కదిలేను. నిన్న సాయంత్రమంతా నాతో తిరిగిన వేలుమణికి యీ వేలుమణి డూప్‌లా అనిపించేడు.

"ఎలా వుంది?" అన్నాడు యాదవ రెడ్డి:

"చాలా హృదయ విదారకంగా వుంది" అన్నాను,

"నీది మరీ కుర్రవాడి మనస్తత్వం. గోరిల్లా హీరోని చంపేస్తుందనుకున్నావా? కాదు. హీరో చేతిలో అదే చచ్చిపోతుంది,"

"అవును చూసేను."

"గమ్మత్తేవిటంటే అది గోరిల్లా కాదు."

"అవును వేలుమణి."

"వేలుమణీకాదు వెంకటసుబ్బయ్యా కాదు. అది సీతామహాలక్ష్మి, మాం సెక్స్ డాన్సర్. చనుకట్టుతీరు బాగుంటుంది. సినిమాలో గోరిల్లా చావగానే శాపవిమోచనమై గంధర్వకన్య అవుతుంది. అప్పుడు గంధర్వ కన్య వేషంలో సీతామహాలక్ష్మి డ్యాన్సు చేస్తుంది. బ్రహ్మాండమైన ఓపెనింగ్స్ వుంటాయి తను పిక్చర్లోవుంటే."

యాదవరెడ్డి మాటలు వింటూ ఎంతో సేపు గడిపేను. 'పనిమీద వచ్చావా' అని అడిగినప్పుడు, సెలవుల్లో ఏం చెయ్యాలో తోచక సరదాగా మద్రాసులో తిరిగిపోదామని వచ్చేనని చెప్పేను. ఆ సాయంత్రం రెడ్డి నన్ను హోటల్లోరూము ఖాళీ చేయించి వాడింటికి తీసుకుపోయేడు,

ఫ్లోర్‌లో అసంగతంగా ఐడిపోయినవల్ల మళ్ళీ వేలుమణీ, నేనూ కలియడం జరగలేదు. అతని గురించి జాలిపడుతూ ఆలోచించడం తప్ప నాకూ అతన్నీ మళ్ళీ కలిసే ప్రయత్నం చెయ్యాలనిపించలేదు. వేలుమణికూడా ప్రయత్నించినట్టులేదు.

వేలుమణిని చూసేకనాకు వేషంమీద మోజుతగ్గింది. నాల్గురోజులపాటు వూళ్ళో తిరిగేను,

ఆ మర్నాడు రెడ్డితో పబ్లిసిటీ సెక్షన్‌లో కూర్చున్నప్పుడు వేలుమణి పిల్లిలా వచ్చేడు. వంగి నమస్కారం పెట్టేడు. రెడ్డి వేలుమణిని చూడకుండా ఏష్ట్రేకి కదుపుతూ, నుసికేసిచూస్తూ "ఏవయ్యా!" అన్నాడు. నేను వేలుమణికేసిచూసేను, నాకేసిచూసి యిరకాటంగా చిరునవ్వునవ్వుతూ

"అబ్బే! ఏమీలేదండి" అంటూ నసిగేడు.

"ఏమిటయ్యా! పిక్చరంతా పూర్తయ్యాక. ఏం రావలిసిందంతా ముందే తీసుకున్నావుగా"

"అది కాదండి. యీ సారన్నా టైటిల్స్‌లో కాస్త నాపేరు రాయించండి సార్"

రెడ్డి పకపకా నవ్వేడు. "ఓస్ అదా! సర్లేవెళ్ళు!"

వేలుమణి చిన్న బుచ్చుకుంటూ వెనక్కి తగ్గేడు. నన్ను కూడా నవ్వకలపమన్నట్టు రెడ్డి నాకేసి చూస్తేసగం నవ్వు కష్టంగా నవ్వేను.

ఆ తర్వాత రోజు రెడ్డినన్ను ఆఫీసులో కూర్చోబెట్టి ఎక్కడికో వెళ్ళేడు. ఆ సెక్షనంతా కలయచూస్తూంటే ఓ టేబులు మీద "మంచిపిడుగులు" తాలూకు టైటిల్ షీట్స్ కనిపించేయి. యింకా డైరెక్టరు పేరూ, నిర్మాతల పేర్లూ పూర్తిగా దిద్దలేదు. వెదికి చూస్తే వేలుమణి పేరెక్కడా నాక్కనబడలేదు. నాకు మళ్ళీజాలేసింది. యింకా రెడ్డి రాలేదు. అక్కడ యీజీచైరొకటి కనిపిస్తే అందులో అనీజీగావాలి కళ్ళు మూసుకున్నాను,

కళ్ళు తెరిచేసరికి వెళ్ళిపోతున్న వేలుమణి వెనకభాగం కనబడిందినాకు. యింకా రెడ్డిరాలేదు. ఎందుకో అనుమానంవచ్చి మళ్ళా టైటిల్‌షీట్స్ దగ్గరకి వెళ్లేను. పైకితీసిన షీటుమీద వుపపాత్రధారుల పేర్లక్రింద "గోరిల్లా-వేలుమణి" అని కొంకిరగీతల్తో రాసుంది. దాంతో ఆషీటంతా అసహ్యంగా తయారయింది. ఆ సినిమా మొత్తానికి టైటిల్స్ ఒక్కటే బాగుంటాయనుకున్న నాకు, ఆ కాస్త ఆశకూడాపోయింది. అయినా ఎందుకో వేలుమణిమీద జాలిపడుతున్న నా మనసుకి వుపశమనం కలిగినట్టయింది.

మద్రాసు వదిలి వచ్చేముందు "మంచి పిడుగులు" ప్రీవ్యూచూసేను. విచిత్రం! టైటిల్స్‌లో వేలుమణిపేరు కనబడలేదు. కుత్తుకలోనే కట్‌చేసినట్టున్నారు. వేలుమణి ప్రయత్నంకాస్తావెర్రిప్రయత్నమైపోయింది తెరచాటుబ్రతుకు మరీ కత్తెరచాటు బ్రతుకైపోయింది.

అన్ని చిత్రాల్లోనూ చిన్నపాత్రల్లోనే కనిపించే వేలుమణి చిత్రం ఏమిటంటే యిందులో కనీసం మనిషిగానైనా కనిపించలేదు. అచ్చుమచ్చు అడవిలో తిరిగే గోరిల్లాలాగేవున్నాడు. జంతువై మరణించేడు. నాకు మాత్రం వేలుమణి మరణించినట్టువుంది. చివరికి ప్రేక్షకులు వేలుమణిని వేషం వేసినమనిషి అనికూడా అనుకోరు. ఏ సర్కసు మృగమో అనుకుంటారు. కానీ వేలుమణికూడా చిత్రవిజయానికి తోడ్పడుతాడు. పావం! తాజ్‌మహల్ కట్టిన కూలీలాగే తారాపథంలో వేలుమణి కనపడని నక్షత్రంగా వుండిపోతున్నాడు.

ఏమిటో! నటుణ్ణికావాలని మద్రాసువెళ్ళి వెనక్కిమళ్ళి, వేలుమణి ధర్మమా అని మళ్ళీ, కథవ్రాయడం మానేయడం మానేసి, రచయితనయిపోయేను. నేను మరి కంచికి వెళ్ళను.

□●□

---

● ఓ వెంకట్రావు జేబులో కడుపుతోవున్న బల్లిగున్న పెద్దపెట్టెతో వేలం జరుగుతున్న చోటికి వచ్చేడు.
పంజరంలోవున్న చిలుకను పాటకుపెట్టారు.
"పదిహేనురూపాయలు" అన్నాడు వెంకట్రావు,
"ఇరవై" అన్నారెవరో
"ఇరవై అయిదు" అన్నాడు వెంకట్రావు.
"నలభై" అన్నదొకకంఠం.
"యాభై" అన్నాడు మళ్ళా వెంకట్రావు.
తర్వాత ఎవరూ మాట్లాడలేదు. 'మీరేతీసుకోండి' అని వేలందారుడు పంజరం యిచ్చి రెండో చెయ్యిచాపి అయిదు పదిరూపాయల నోట్లూ అందుకున్నాడు.
వెంకట్రావు 'ఈ పక్షికి ఇంతఖరీదా? ఇది మాట్లాడుతుందా పోనీ......." అన్నాడు.
"మాట్లాడమా? భలేవారండీ. ఇందాకటినుంచీ మీతో పాటను పెంచిందెవరనుకున్నారు" అన్నాడు వేలందారు.